ప్రకాశం జిల్లా                                                                 తేది:*03.09.2025*

**విద్యార్థుల ప్రతిభా వికాసానికి కళా ఉత్సవాలు దోహదం చేస్తాయి: ప్రకాశం జిల్లా ఎస్పీ *A.R.* దామోదర్, ఐపీఎస్ గారు**

**విద్యార్థుల సాంప్రదాయ నృత్యాలు, ప్రదర్శనలతో ఆకట్టుకున్న కార్యక్రమం**

పి.యం.శ్రీ నవోదయ విద్యాలయం, ఒంగోలు లో రీజినల్ స్థాయి కళా ఉత్సవ్ పోటీలు రెండురోజులు (తేదీ:*2,3*ల) నుండి అట్టహాసంగా రిమ్స్, ఒంగోలు ఆడిటోరియం వేదికగా జరిగినాయి. ఈ పోటీలలో పాల్గొనేందుకు నవోదయ విద్యాలయ సమితి, హైదరాబాద్ రీజియన్  పరిధిలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, అండమాన్ నికోబార్, కేరళ, కర్ణాటక, పుదుచ్చేరి రాష్ట్రాల నుండి *165* మంది విద్యార్థులు మరియు వారి అధ్యాపకులు తరలి వచ్చారు. ఈ కార్యక్రమానికి ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ *A.R.*దామోదర్ ఐ.పి.యస్ గారు నవోదయ కళా ఉత్సవ్ ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ *A.R.*దామోదర్ ఐ.పి.యస్ గారిని భారతీయ సంప్రదాయ పద్ధతిలో నవోదయ విద్యార్థులు అధ్యాపకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సంస్కృతి సాంప్రదాయాలను చాటి చెప్పేలా విద్యార్థులు ప్రదర్శించిన పలు ప్రదర్శనలను జిల్లా ఎస్పీ గారు వీక్షించారు. అనంతరం జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ పలు రాష్ట్రాలకు చెందిన నవోదయ విద్యాలయాల విద్యార్థులు ఒంగోలులో జరిగిన కళా ఉత్సవ్ లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు కళా నైపుణ్యం పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని ఎస్పీ గారు తెలిపారు. భారతదేశ సంస్కృతి సంప్రదాయాలకు నిలువుటద్దమని, పలు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు తమ సాంప్రదాయ నృత్యాలను ప్రదర్శించడం అభినందనీయమన్నారు. అలాగే కళా ఉత్సవ్ విజయవంతం చేసేందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను జిల్లా ఎస్పీ గారు అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, తాలూకా సీఐ విజయకృష్ణ, ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



















